# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 సంచిక: 306 హైదరాబాద్ మంగళవారం 22-04-2025 పేజీలు: 08



రిపోర్టర్లు కావలెను

కాల్ : 9177920459


# లక్ష మార్క్ దాటిన తులం ధర

## చైనా, అమెరికాల మధ్య సుంకాల వార్

## భారీగా పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్21:**

బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం వల్ల బంగారం ధరలు పెరిగిపోయాయి. దీంతో డాలర్ బలహీనపడి.. మదుపర్లు బంగారంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం

మిగతా 2వ పేజీలో..

# పదేళ్ల తర్వాత మోక్షం



- సెర్ప్ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధం
- 3974 మంది విజ్ఞప్తికి గ్రీన్ సిగ్నల్
- మంత్రి సీతక్క ఆదేశాలు.. జీవో జారీ

**హైదరాబాద్,ఏప్రిల్21:**

పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఉద్యోగులకు బదిలీలకు పదేళ్ల తర్వాత మోక్షం కలుగుతోంది. తెలంగాణ వచ్చినప్పటి నుంచి బదిలీలు లేకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ బదిలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. మంత్రి సీతక్క ఆదేశాలతో సెర్ప్‌లో వందశాతం బదిలీలకు అనుమతిస్తూ ప్రభుత్వం సోమవారం జీవో జారీ చేసింది. రాష్ట్రంలో 3974 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారు మండల సమాఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్స్, మండల బుక్ కీపర్స్, కమ్యూనిటీ కోఆర్డినేటర్‌ఎల్2, అడ్మినిస్ట్రేటీవ్ అసిస్టెంట్/ప్రాజెక్టు సెక్రటరీ, డ్రైవర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్స్‌ఎల్3గా పనిచేస్తున్నారు. ఒకే దగ్గర ఏళ్ల తరబడి పనిచేస్తుండటంతో ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు బదిలీలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ బదిలీలతో పనుల్లో వేగం పెరగనుంది. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులు సైతం ఉత్సాహంతో పనిచేయనున్నారు. సెర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పాలసీ కొనసాగుతుంది. మహిళా సంఘాలను స్వయం ఉపాధి నుంచి ఉపాధి కల్పన, సంపద సృష్టి దిశలో ప్రభుత్వం తీర్చిదిద్దుతున్నది. ఈ ప్రక్రియ వేగవంతం కోసం బదిలీలు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వ బదిలీల నిర్ణయంతో సెర్ప్‌లో నూతన ఉత్తేజం నెలకొన్నది.

# తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

- ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్‌పోలో సీఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్21:**

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్‌పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచుకోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్‌ల మధ్య ఉన్న చారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్‌కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ, బయో టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్

మిగతా 2వ పేజీలో..



# ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు
- సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్21:**

తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తాము తసీఉకుంటున్న నిర్ణయాలు దేశాభివృద్ధిని కాంక్షించి తీసుకుంటున్నాయేనని అన్నారు. సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చ డానికి సాధారణంగా

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం

- గతంలో కొందరి ప్రయోజనాలే నెరవేరాయి
- మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం
- డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క



**ఖమ్మం,ఏప్రిల్21:**

తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు. మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా

మిగతా 2వ పేజీలో..

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

## ఇటీవలే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి

## సంతాపం తెలిపిన ప్రపంచనేతలు

### ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం



**న్యూఢిల్లీ, ఏప్రిల్21:**

వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్ ఈ బాధ్యతలు చేపట్టారు. ఫ్రాన్సిస్

మిగతా 2వ పేజీలో..

ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
22.04.2025
మంగళవారం | హైదరాబాద్



## ఆది శ్రీనివాస్‌కు రూ.25లక్షలు అందజేసిన చెన్నమనేని రమేశ్

- పౌరసత్వం కేసులో హైకోర్టు తీర్పు

**హైదరాబాద్,ఏప్రిల్21:**
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ హైకోర్టులో రూ.25లక్షల డీడీ అందజేశారు. చెన్నమనేని పౌరసత్వంపై గతంలో ఆది శ్రీనివాస్ తెలంగాణ హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. జర్మనీ పౌరసత్వం కలిగి ఉండి తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ చేశారని.. ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ అంశంపై కోర్టులో ఆది శ్రీనివాస్ సుదీర్ఘ కాలం పోరాడారు. పలు దఫాలుగా విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. చెన్నమనేని రమేశ్‌కు జర్మనీ పౌరసత్వం ఉన్నట్లు తేల్చింది. తప్పుదోవ పట్టించినందుకు ఆయనకు జరిమానా విధించింది. పిటిషనర్ ఆది శ్రీనివాస్‌కు రూ.25లక్షలు, న్యాయసేవాధికార సంస్థకు రూ.5లక్షలు ఇవ్వాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పు మేరకు నేడు ఆ డబ్బును డీడీల రూపంలో చెన్నమనేని రమేశ్ అందజేశారు.

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

- ఉట్నూరు కేసు కొట్టివేత

**హైదరాబాద్,ఏప్రిల్21:**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదు అయింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ చేస్తూ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానంలో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఇరువైపుల వాదనలు విన్న జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిరదని కేటీఆర్ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణమ్మ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా మాజీ మంత్రి కామెంట్స్‌పై స్థానికంగా ఉన్న ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూసీ ప్రక్షాళనపేరుతో కుంభకోణం చేశారంటూ కేటీఆర్ అన్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారంటూ సుగుణమ్మ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ క్రమంలోనే కేటీఆర్‌పై ఉట్నూరు పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ చేశారు. ఉట్నూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై సుదీర్ఘంగా వాదనలు జరుగగా.. హైకోర్టు ఈరోజు (సోమవారం) తుది తీర్పును వెల్లడిరచింది. మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ జస్టిస్ కె.లక్ష్మణ్ బెంచ్ తీర్పును వె

## అంబేడ్కర్ అందరివాడు

- కొందరికే పరిమితం చేయడం తగదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**కరీంనగర్,ఏప్రిల్21:**
అంబేడ్కర్ అందరివాడని, ఆయనను కేవలం దళితులకు చెందిన నేతగా చూడరాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ శుభమంగళ గార్డెన్‌లో జయంతి ఉత్సవాల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. కొంతమంది ఆ మహనీయుడిని దళితులకే పరిమితం చేస్తున్నారని .. కాని ఆయన భారత దేశ ప్రజలందరికి దేవుడన్నారు. అంబేడ్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగాతీసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పడినన్ని అవమానాలు ఎవరు ఎదుర్కోలేదన్న కేంద్రమంత్రి వాటినే సోపానాలుగా మార్చుకొని తన చదువును దేశానికి ధారపోసిన గొప్పనేత అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను అవమానించిందని.. ఆయనకు భారతరత్న ఇవ్వకుండా... ఎన్నికల్లో ఓడిరచిందన్నారు. అంబేడ్కర్ చనిపోతే ఢల్లీలో అంత్యక్రియలు చేసేందుకు అభ్యంతరం తెలిపిన కాంగ్రెస్ పార్టీ .. ఆయన పార్థివ దేహాన్ని ముంబయికి పంపి అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ విమాన చార్జీలు వసూలు చేసిందన్నారు. అంబేడ్కర్ ఆశయాలను బీజేపీ అమలు చేస్తుంటే కాంగ్రెస్ ఆయన చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఒకప్పుడు రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ ఓట్లకోసం ముస్లిం రిజర్వేషన్లకు కుట్ర చేసిందని

## అసలును పోలిన నకిలీ నోట్లు

- అప్రమత్తం చేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్21:**
దేశంలో దొంగనోట్ల చెలామణి కలకలం రేపుతోంది. దొంగనోట్ల తయారీ దారులు అత్యంత పకడ్బందీగా ముద్రణ చేస్తునట్లు తెలుస్తోంది. నోట్ల రద్దు తరవాత వాటిని చాలవరకు కంట్రోల్ చేసినా, అడపాదడపా పట్టుబడుతూనే ఉన్నాయి. తాజాగా అత్యాధునిక టెక్నాలజీ వాడి తయారుచేసిన రూ.500 దొంగనోట్లు చెలామణిలోకి వచ్చినట్లు కేంద్ర హోంశాఖ హెచ్చరికలు జారీ చేయడం మరింత కలకలం రేపింది. ప్రజలు వీటి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీతో కూడా పంచుకొంది. ఆ దొంగనోట్ల ప్రింటింగ్, నాణ్యత చాలావరకు అసలు నోట్లులాగే ఉన్నట్లు వెల్లడిరచింది. వాటిని గుర్తించడం కూడా చాలా క్లిష్టంగా మారిందని వెల్లడిరచింది. ఈ చిన్న తప్పును గుర్తించాలంటే ఆ నోటును క్షుణ్ణంగా పరీక్షించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడిరచింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఇవి మార్కెట్లో ఉన్నాయని హెచ్చరించారు. మార్కెట్లో మొత్తం ఎన్ని ఉన్నాయో గుర్తించడం కష్టమని ఉగ్ర ఫైనాన్స్‌పై దర్యాప్తు చేస్తున్న ఓ అధికారి చెప్పారు. ప్రజలు, వ్యాపార సంస్థలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు ప్రజలు కూడా అసలేదో, నకిలీ ఏదో తెలుసుకోలేక కంగారు పడాల్సిన దుస్థితి ఏర్పడిందిి.

## లక్ష మార్క్ దాటిన తులం ధర

మొదటి పేజీ తరువాయి
సోమవారం 3,405 డాలర్లకు చేరింది. దీన్ని అనుసరించి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు 24 క్యారెట్ల బంగారం రూ.1,00,016కు చేరింది. ఈ ఏడాదిలో బంగారం దాదాపు రూ.20వేలకు పైగా పెరగడం గమనార్హం. ఈ క్రమంలో బంగారం సరికొత్త రికార్డును నమోదు చేసింది. 10 గ్రాముల మేలిమి పసిడి ధర అక్షరాలా లక్ష రూపాయలకు చేరింది. దేశీయంగా లక్ష రూపాయల మార్కును అందుకుంది. సాయంత్రం 5.30 గంటల సమయానికి 24 క్యారెట్ల పసిడి రూ.1,00,016కు చేరింది. ఆపై కాస్త దిగి వచ్చి రూ.99,900 వద్ద ట్రేడవుతోంది. శుక్రవారం ముగింపుతో పోలిస్తే దాదాపు రూ.2 వేలు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధర దాదాపు రూ.20 వేలకు పైనే పెరగడం గమనార్హం. డిసెంబర్ 31న సుమారు రూ.79 వేలు ఉన్న పసిడి ధర.. గడిచిన మూడున్నర నెలల్లో 26 శాతం మేర పెరిగింది. అటు వెండి ధర సైతం కిలో మళ్లీ రూ.లక్షకు చేరువవుతోంది. గతంలో ఓసారి లక్ష మార్కును దాటిన వెండి.. ప్రస్తుతం రూ.99,299 పలుకుతోంది. అటు మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి తొలిసారి రూ.96 వేల మార్కు దాటింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్స్‌లో 10 గ్రాముల పసిడి ఒక్క రోజులోనే రూ.1621 మేర పెరిగి ఇంట్రాడేలో రూ.96,875 వద్ద గరిష్ఠాన్ని తాకింది. రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు కలిగిన అమెరికా చైనాల మధ్య వాణిజ్యం విషయంలో సయోధ్య కుదిరేంతవరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

మొదటి పేజీ తరువాయి
1938లో అర్జెంటీనాలో జన్మించారు. దక్షిణ అమెరికా నుంచి ఈ పదవిని అందుకొన్న తొలి వ్యక్తి ఆయనే. తరచూ సామాజిక అంశాలపై కూడా పోపం వ్యాఖ్యలు చేస్తుంటారు. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడిగారు. దీనిని ఆయన వినయం, సేవాతత్పరతకు చిహ్నంగా భావిస్తారు. పోప్ ఫ్రాన్సిస్ తన మరణానికి కొన్ని గంటల ముందు కూడా ఈస్టర్ పర్వదినాన భక్తులకు సందేశం ఇచ్చారు. వాటికన్ నగరంలోని పీటర్స్ స్క్వేర్‌లో దాదాపు 35,000 మందిని ఉద్దేశించి ఆయన ప్రపంచం కోసం సందేశం ఇచ్చారు. 'బ్రదర్స్ అండ్ సిస్టర్స్, హ్యాపీ ఈస్టర్..!' అని పోప్ స్వయంగా చెప్పారు. అనంతరం ఆయన సందేశాన్ని ఆర్చి బిషప్ డియాగో రావెలి చదివి వినిపించారు. సంక్షోభాలతో రగులుతున్న గాజా, ఉక్రెయిన్, కాంగో, మయన్మార్‌లలో శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భార్య ఉషతో కలిసి ఈస్టర్ సందర్భంగా పోప్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోప్ మూడు పెద్ద చాకొలెట్ ఈస్టర్ ఎగ్స్‌ను వాన్స్ దంపతులకు బహూకరించారు. ఆయన అనారోగ్యం పాలైన తర్వాత అంతమంది జనాల్లోకి రావడం ఇదే తొలిసారి. ప్రత్యేక వాహనంలో ప్రజల మధ్య నుంచి ఆయన ప్రయాణించడం విశేషం. మధ్యలో ఆగి పసికందులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఆదివారం జరిగిన ఈస్టర్ వేడుకల్లో సైతం ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు వాటికన్ సిటీ వర్గాలు వెల్లడిరచాయి. పోప్ ఫ్రాన్సిస్ తన 12 ఏళ్ల వయస్సు నుంచే చర్చి, సమాజం, అట్టడుగు వర్గాల కోసం అంకితభావంతో పని చేశారు. 1936,డిసెంబర్ 17వ తేదీన అర్జెంటీనాలో పోప్ ఫ్రాన్సిస్ జన్మించారు. 2013 మార్చి 13న 266వ పోప్‌గా ఫ్రాన్సిస్ ఎంపికయ్యారు. ఆయన మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోప్ ఫ్రాన్సిస్ మృతికి ఆయన సంతాపాన్ని తెలిపారు. ఆయన మరణం తనను తీవ్రంగా కలత పెట్టిందన్నారు. భారత ప్రజలపై పోప్ ఫ్రాన్సిస్ ప్రేమాభిమానాలు నిత్యం నిలిచి ఉంటాయని ఆయన వ్యాఖ్యానించారు. కాథలిక్ సమాజానికి ఈ సందర్భంగా ఆయన తన సంతాపాన్ని తెలిపారు. అలాగే చిన్ననాటి నుంచి క్రీస్తు ఆదర్శాలను పోప్ ఫ్రాన్సిస్.. తనను తాను అంకితం చేసుకున్నారని వివరించారు. పేదలు, అణగారిన ప్రజలకు ఆయన సేవలందించారని గుర్తు చేశారు. దేవుని ఆలింగనంలో ఆయన ఆత్మకు శాశ్వత శాంతి లభిస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్ల మంది కాథలిక్కులు.. పోప్ ఫ్రాన్సిస్‌ను ఆరాధిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది ఇటలీలో జీ7 శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశం వేదికగా పోప్‌ను ప్రధాని మోదీ కలిసి సంగతి తెలిసిందే. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌తో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. పోప్ మరణ వార్త ఇప్పుడే తెలిసింది. నేను ఆయన్ను నిన్నే కలిశాను. కొవిడ్ తొలినాళ్లలో ఆయన ప్రసంగాలను నేను మర్చిపోలేను. అవి చాలా అద్భుతమైనవని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణానికి ప్రపంచం సంతాపం తెలియజేస్తోంది. విధివంచితుల విషయంలో ఆయన ప్రేమ, మానవత్వం కేథలిక్ ప్రపంచానికి వెలుపల కూడా కొన్ని లక్షల మందిని ప్రభావితం చేసిందని ఐరోపా సమాఖ్య అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మరణం ప్రపంచానికి తీరని లోటు. ఆయన కరుణ, ప్రేమకు ప్రతిరూపం. సత్యం కోసం ఎప్పుడూ నిలబడ్డారు. అన్యాయాలపై నిర్భయంగా మాట్లాడారు. పేదలు, అణగారిన వర్గాలపై చాలా శ్రద్ధ చూపించారు. మరింత శాంతియుత, దయామయ ప్రపంచాన్ని కోరుకొనే లక్షల మందికి ఆయనో స్ఫూర్తిదాత అని ప్రియాంకా గాంధీ వాద్రా అన్నారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి మానవాళికి తీరని లోటు. ఆయన మహోన్నత ఆధ్యాత్మిక వ్యక్తి. తన జీవితాన్ని చర్చి, మానవాళి సేవకు అంకితం చేశారు. సామాజిక న్యాయం కోసం అవిశ్రాంత కృషి చేశారు. ప్రపంచ శాంతి స్థాపకుడిగా పోప్ ఫ్రాన్సిస్ పాత్ర అద్భుతం అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ మృతి నన్ను ఎంతో బాధించింది. ఆధ్యాత్మిక నాయకుడిగా కోట్ల మందిలో స్ఫూర్తి నింపారు. శాంతి సందేశంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ప్రపంచ క్యాథలిక్ కమ్యూనిటీకి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.





## తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు

మొదటి పేజీ తరువాయి
రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్ లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్‌తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

## తెలుగు రాష్ట్రాల జడ్జిలు బదిలీ

**హైదరాబాద్, ఏప్రిల్ 21:**
ఏపీ, తెలంగాణ హైకోర్టుల న్యాయమూర్తుల బదిలీ జరిగింది. ఈమేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సుల మేరకు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్ మద్రాస్ హైకోర్టుకు.. జస్టిస్ పి.శ్రీసుధ కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.మన్మథ రావును కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేశారు.



## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం

మొదటి పేజీ తరువాయి
5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలని అన్నారు.




## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి
కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను నెలకొల్పుతోందని అన్నారు. 2023లో లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడిరది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

# మజ్లిస్ కోసమే పోటీకి బీఆర్ఎస్ దూరం

- ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్21:**
నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కెసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మకైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిధిలోని కాకార్పొరేటర్‌లతో కిషన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయి. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు వేయకుండా బీఆర్ఎస్ పార్టీ బెదిరుస్తుంది. ఇది తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలను అవమానించడమే. ఎంఐఎం కోసం ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు వేయలేదు. బీజేపీని ఓడిరచేందుకు ఈ రెండు పార్టీలు పోటీ చేస్తాయి. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయి. సెక్యులర్ అని రాహుల్ గాంధీ ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారు. మజ్లిస్ పార్టీ రజాకర్ పార్టీ అవునా? కదా? రాహుల్ గాంధీ చెప్పాలి.మజ్లిస్ పార్టీ మోచేతి నీళ్లు ఎందుకు తాగుతున్నారు. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మజ్లిస్‌కు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. 15 నిమిషాల సమయం ఇస్తే వందకోట్ల హిందువుల సంగతి చూస్తామన్న మజ్లిస్ పార్టీకి ఎందుకు మద్దతు ఇస్తున్నారో చెప్పాలి. బయట ఈ రెండు పార్టీలు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతారు కానీ ఓవైసీ దగ్గర వంగి వంగి సలాంలు కొడతారు' అని కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఏ ప్రాతిపదికన కేసీఆర్ పోటీ చేయడం లేదో చెప్పాలి. ఎవరిని గెలిపించడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కార్పొరేటర్‌లను పిలిచి ఓటు వేయొద్దని ఎందుకు బెదిరిస్తున్నారు. మీకు చీము నెత్తురు ఉంటే ఎంఐఎంకు బహిరంగంగా ఎందుకు ఓటు వేయరు. మీ బాస్ (ఒవైసీ)ను బుజగించేందుకు దూరంగా ఉండాలని నిర్ణయం. కాంగ్రెస్ పార్టీ పాత బస్తీలో డిపాజిట్ రాదని తెలిసినా పోటీ చేసింది.. ఇప్పుడు ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలి. మజ్లిస్ పార్టీని తెలంగాణకు ముఖ్యమంత్రిని చేయడానికి ఈ రెండు పార్టీలు పోటీ పడుతాయి. ఇప్పటికే హైదారాబాద్ నగరంను ఎంఐఎంకు అప్పగించాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.





# చంద్రబాబు కోసం తన ప్రాణాలను అయినా తృణప్రాయంగా అర్పిస్తా...

- **టీడీపి ముఖ్య నాయకుడు అధికార మదంతో విర్ర వీగుతున్నాడు**
- **తాజా పరిణామాలపై ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు తో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ చర్చ**

**విశాఖపట్నం,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**తెలుగుదేశం పార్టీకి చెందిన విశాఖలోనే ఉంటున్న ఒక కీలకమైన నాయకుడు అధికార మదంతో ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసం ఆవరణలో సోమవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆ నాయకుడి విషయమై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో చర్చించానని తెలిపారు.వైసీపీ అరాచక పాలన ను కొనసాగించినపుడు ప్రజల పక్షాన పోరాటం చేసిన తాను.. ఇప్పుడు కూడా అదే పోరాట మార్గంలో ప్రయాణం చేస్తున్నానని తెలిపారు. అయితే తన పోరాట పటిమ రుచించని ఆ నాయకుడు తన పట్ల అవమానకరంగా వ్యవహరించారని పేర్కొన్నారు. తాను చంద్రబాబు నాయుడు గుండెల్లో స్థానం సంపాదించానని,చంద్రబాబు కోసం తన ప్రాణాలను అయినా తృణప్రాయంగా అర్పిస్తానని తెలిపారు. చంద్రబాబుతో తన సాన్నిహిత్యాన్ని తట్టుకోలేక ఆ వ్యక్తి కడుపు మంటతో రగిలిపోతున్నారన్నారు. ఈ క్రమంలోనే తన పట్ల అవమానకరంగా మాట్లాడిన ఆ నాయకుడు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమస్యను ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకుని వెళతానని తెలిపారు.మరో వైపు ఆ నాయకుడు యథేచ్ఛగా అక్రమాలు,భూ ఆక్రమణలకు పాల్పడుతూ పార్టీకి చెడ్డ పని తీసుకొస్తున్నారని ఆరోపించారు.

# వరి ధాన్యం కొనుగోల్లను పకడ్బందీగా నిర్వహించాలి.

- **నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.**
- **ఎమ్మెల్యే మెగా రెడ్డి బలిజపల్లి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం.**
- **నిర్వాహకులపై ఎమ్మెల్యే ఆగ్రహం.**



**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**వరి ధాన్యం కొనుగోలులను పకడ్బందీగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హెచ్చరించారు. సోమవారం పెద్దమందడి మండలం భలిజపల్లి పిఏ సి ఎస్ కేంద్రాన్ని, వనపర్తి మండలం అంకుకూరు పిఎసిఎస్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తనకు నేరుగా ఫోన్ చేయాలంటూ రైతులకు తన ఫోన్ నెంబర్ ఇచ్చారు. తేమశాతం పేరుతో రైతులను సతాయిస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఆయన సోమవారం ఉదయం పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యం గురించి ఎవ్వరు అధైర్య పడరాదని కొనుగోలు కేంద్రాలలోని చివరిగింజ వరకు కొంటామని ఆయన అన్నదాతలకు భరోసా కల్పించారు. బలిజపల్లి కొనుగోలు కేంద్రంలో నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆయన ఆగ్రహ వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలు నమోదు చేయాలని, కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించినా ఎందుకు పాటించడం లేదంటూ నిలదీశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక తహసిల్దార్ సరస్వతిని ఆదేశించారు. తేమ శాతం దొడ్డు వడ్లకు 17 సన్న వడ్లకు 14 వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైసు మిల్లర్లు తీసుకోకుండా సతాయిస్తే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తే తనకు చిన్న మెసేజ్ పంపిన వెంటనే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, పెద్దమందడి వనపర్తి మండలాల తాసిల్దారులు, అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కీ చిక్కిన ఆర్ఐ భూ సర్వే కోసం రూ.26 వేలు..

- **రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్న అధికారులు.**
- **జనగామ జిల్లాలో ఘటన.**

**రఘునాథపల్లి ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**జనగామ జిల్లాలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. జిల్లాలోని చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఏసీబీ దాడులు చేయగా.. ఆర్ ఐ వినయ్ కుమార్ లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. భూ సర్వే కోసం డబ్బులు డిమాండ్ చేయగా.. బాధితులు సోమవారం రూ.26 వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెండ్ గా పట్టుకున్నారు. అనంతరం ఆర్ ఐని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే ఇటీవలే జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ లో సబ్ రిజిస్ట్రార్ ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా చిల్పూర్ మండల కేంద్రంలో ఏసీబీ దాడులు జరగడంతో తీవ్ర చర్చగా మారింది.



# శ్రీ సింహాచలం దేవస్థానం సంస్కృతిక ఉన్నత పాఠశాల సిల్వర్ జూబ్లీ కలయిక

**సింహాచలం,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**

ఎక్కడో పుట్టి ఒకే చోట చేరి కలసిన పాఠశాల లో విద్య పూర్తి చేసుకొని ఎంతో ఎదిగిన విద్యార్థులు 25 ఏళ్ళ తరువాత కలిస్తే ఆ సంతోషమే వేరని పూర్వ విద్యార్థులు అంటున్నారు. 25 ఏళ్ళ క్రితం విద్యా అభ్యసించిన చోటకు వచ్చి చిన్ననాటి మిత్రులు తో చదువు చెప్పిన గురువులు తో కలిసి పాత గుర్తులు నెమరు వేసుకుంటున్న ఎందరో పెద్దలు. అందరి తో కలిసి మెలిసి జీవితం లో వారి అనుభవాలను పంచుకుంటూ, గురువులు కు సన్మానం చేస్తూ కలయిక ను పదిలం గా మార్చుకున్న పూర్వ విద్యార్థులు. ఎంతో ఎత్తుకు ఎదిగిన విద్యార్థులు చూసిన గురువులు సైతం బౌద్వేగబరితం అయ్యారు. కష్ట సుఖాలు లో అందరు తోడు నీడల ఉండాలని సుఖం గా ఉండాలని విద్యార్థులను దీవించారు..






# తాలులేని వరి ధాన్యాన్ని తెచ్చి రైతులు లబ్ధి పొందాలి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు.**

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**రైతులు వరి ధాన్యాన్ని తాలు లేకుండా తగిన తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి త్వరగా లబ్ధి పొందాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఉదయం చిట్యాల మార్కెట్ యార్డును సందర్శించి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఐ. కె.పి, పి. ఎ.సి.ఎస్, మెప్మా ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ఎప్పటికప్పుడు గోదాము, మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు పండించిన వరికి సరైన తేమ ఉండి, తాలు, చెత్త లేకుండా తీసుకురావాలని అలాంటి ధాన్యం వెంటనే కొనుగోలు చేసి 48 గంటల్లో డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయించడం జరుగుతుందని తెలియజేశారు. తేమ ఎక్కువగా ఉంటే ఉదయం పూట ఎండకు ఆరబెట్టి సాయంత్రం టార్పాలిన్ కప్పి అకాల వర్షాల బారిన పడకుండా ధాన్యం కాపాడుకోవాలని సూచించారు.

# వివాహ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ మేనల్లుడు ఉదయ్ రాజ్ అమూల్యల రిసెప్షన్ సోమవారం రోజున,కర్మన్ గట్ లోని శివారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టిడి జనార్దన్ రెడ్డి, నరసయ్యగూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్,ఆరూరు మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల మధు,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి,అరూర్ గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# చింతలపూడిలో మే 10వ తేదీన మేఘ లోక్ అదాలత్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం):**

స్థానిక సివిల్ కోర్టులో మే 10వ తేదీన జరిగే మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధు బాబు కోరారు. సోమవారం కోర్టు ఆవరణంలో న్యాయవాదులతో లోక్ అదాలత్ పై కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ నువినియోగించుకోవాలని సూచించారు మెగా లోక్ అదాలత్ లో క్రిమినల్ సివిల్ బ్యాంక్ రికవరీ చెక్ బౌన్స్ బిఎస్ఎన్ఎల్ రికవరీ కుటుంబ తగాదాలు మనోవర్తి ప్రామిసరీ నోట్ కేసులు పరిష్కారం చేసుకో వచ్చని తెలిపారు.రాజీ చేసుకునే వారు ప్రతి రోజు ఫ్రీ లోక్ అదాలత్ సెట్టింగ్స్ నిర్వహిస్తున్నారు కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయము డబ్బు ఆదా అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే మాణిక్యాల రావు, న్యాయవాదులు,కోర్టు సూపరిండెంట్ పి గురవయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.






# ఏప్రిల్ 29న ఏఐవైఎఫ్ జిల్లా మహాసభ ను జయప్రదం చేయండి

**మారోజు నరసింహాచారి,సుద్దాల సాయికుమార్**

**వలిగొండ,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**వలిగొండ మండల కేంద్రంలో అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహ చారి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ, ఏప్రిల్ 29 వ తేదిన యాదిగిరి గుట్టలో లక్కీ ఫంక్షన్ హాల్లో జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, దేశానికి పట్టి పీడిస్తున్న అవినీతి తనాన్ని రూపుమాపడానికి అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతం శపథం చేసి నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తున్నది,విద్యా వైద్యం ఉపాధి హక్కుల సాధన కోసం పదివేల కిలోమీటర్లు సైకిల్ పై రాష్ట్ర నాలువైపుల నిర్వహించింది.గుట్కా పాన్ నిషేధం కోరుతూ గుట్కా తినకు గుటుక్కు మనకు అని ప్రచారోద్యములో పోరు సలిపింది నైతిక విలువలు ప్రజాస్వామ్యాన్ని పరీక్షించాలని ఫ్యాక్నిస్టులకు సీట్లు ఇవ్వద్దు ఓట్లు వేయొద్దు అనే సామాజిక బాధ్యతను యువతకు గుర్తు చేస్తూ ప్రచారం ఆందోళనలు ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని అని అన్నారు.ఈ కార్యక్రమంలో బొడిగ సుదర్శన్,పవన్ కుమార్, నరేష్,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో భారీ వర్షం.. తృటిలో తప్పిన ప్రమాదం

**శంకర్ పల్లి లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.**


**శంకర్ పల్లి ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**శంకర్ పల్లిలో ఈదురు గాలులతో కూడిన ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. సోమవారం మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ వేడిమితో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేయగా సాయంత్రం సమయంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. విపరీతమైన గాలులు వీచడంతోపాటు వర్షం కురిసింది. సంగారెడ్డి రోడ్డు వెంబడి సాయిబాబా కమాన్ వద్ద పక్కనే గల ఓ సూపర్ మార్కెట్ భవనంపై ఉన్న హోర్డింగ్ పక్కకు ఒరిగింది. వర్షం పడుతుండడంతో జనసంచారం లేకపోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. భవనాలపై ఇలాంటి ఓటింగ్ లు పెట్టాలంటే తప్పనిసరిగా మునిసిపాలిటీ అధికారులు అనుమతి తప్పనిసరిగా ఉండాలి. శంకర్ పల్లి పట్టణంలో విపరీతమైన హోర్డింగ్ లు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో భవన యజమానులతో కుమ్మక్కై ఇష్టారాజ్యంగా హోర్డింగులు పెట్టడం తో ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే మున్సిపల్ అధికారులు నిద్ర మేల్కొని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు. అలాగే శంకర్ పల్లి పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్ సమీపంలో విద్యుత్ స్తంభం విరిగిపడటంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.



# కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థి పట్టించుకోని గ్రామ కార్యదర్శి

**శంకర్ పల్లి ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**విచ్చలవిడిగా కుక్కలు జనాలపై స్వైర విహారం చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదివారం రాత్రి మహమ్మద్ హమీద్ ఐదో తరగతి రేవతి స్కూల్ విద్యార్థి తీవ్ర రక్త గాయాలకు గురైన సంఘటన శంకర్ పల్లి మండల్ పరిధిలోని దొంతన్ పల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శంకర్ పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శికి విద్యార్థి తండ్రి మహమ్మద్ ఖాదర్ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని తనకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది అన్నారు. విద్యార్థి ఒంటిపై కనిపిస్తున్న రక్త గాయం చేస్తుంటే అదృష్టవశాత్తు ప్రాణగండం తప్పినట్లు అర్థమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సంఘటనలు హైదరాబాదులో జరుగుతున్నాయని టీవీలో పత్రికలు కూడా చూపిస్తున్న విషయాన్ని నరేష్ కుమార్ గుర్తు చేశారు. కాబట్టి వెంటనే కార్యదర్శి ఎంపీడీవో, ఎమ్మార్వో, స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నరేష్ కుమార్ సూచించారు.





# ఏప్రిల్ 25, 26,27తేదీలలో ఖమ్మం పట్టణంలో జరిగే 5వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.

- **కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం**
- **నిరసనగా,రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలనే డిమాండ్.**

**చేవెళ్ల ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం స్థానిక అంబెడ్కర్ కార్యాలయంలో అరుణ్ అధ్యక్షత జరిగింది. ఎస్ఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీ వేయడం జరిగింది. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎరవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్, డివిజన్ ఉపాధ్యక్షుడు సమీర్, యశ్వంత్, వివేకానంద, దిలీప్, సహాయ కార్యదర్శిలు చరణ్ గౌడ్, చందు తేజ, పండు, సోషల్ మీడియా చిరంజీవి, సాయి గణేష్, డివిజన్ కమిటీ సభ్యులు, దేవేందర్, సాయి గౌడ్, రాహుల్, హరికృష్ణ, బన్నీ, నవీన్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.





# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు..!

**సుల్తానాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**

సుల్తానాబాద్ మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంపేటి రాజేశం అధ్యక్షతన ఈ వేడుకలను జరుపారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుల్తానాబాద్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తోట దివాకర్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చిట్టనవేని రవళి హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు రాజేశం మాట్లాడుతూ పాఠశాల యొక్క అభివృద్ధి పనులు మరియు పిల్లల యొక్క అభ్యసన సామర్థ్యాల గురించి వివరించారు. కాంప్లెక్స్ హెచ్ఎం తోట దివాకర్ మాట్లాడుతూ పిల్లలు ఉపాధ్యాయుల పర్యవేక్షణలో క్రమశిక్షణతో చదువుకొని, జీవితంలో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం ఏఏపిసి చైర్ పర్సన్ మాట్లాడుతూ పిల్లలకు కావలసిన మౌలిక సదుపాయాలు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాగే పాఠశాల చైర్ పర్సన్ గా పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని తెలిపారు. అనంతరం ఐదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కేక్ కట్ చేసి వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు రకరకాల నృత్య ప్రదర్శనలు చేసి ఆకట్టుకున్నారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భూలక్ష్మి,స్థానిక నాయకులు సి.హెచ్ సదయ్య మరియు విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ తోనే రాజ్యాంగానికి ముప్పు

**సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**




**శంషాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** ప్రధాని మోడీ తోనే రాజ్యాంగానికి ప్రమాదం ముప్పు ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎంఎంఆర్ గార్డెన్ లో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభలకు ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొన్నారు. శంషాబాద్ బస్టాండ్ నుండి వందలాదిమంది కార్మికులతో భారీ ర్యాలీలో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశానికి నరేంద్ర మోడీ ప్రధానిగా అయ్యాక ప్రభుత్వ రంగ సంస్థల్లోని ప్రైవేటు వ్యక్తులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టారన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వానికి మెజార్టీ ఉందని ఏది చేసిన నడుస్తుందనుకుంటే అది చెల్లదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏడీసీబీఐ లతో తనకు అనుకూలంగా ఉన్నవారిని ఆర్థిక నేరస్థులైన మినహాయించి వారిని కాపాడుకొని ప్రతిపక్ష నాయకులు వ్యతిరేకంగా మాట్లాడే వారిపై దాడులు చేస్తున్నారన్నారు. రాజ్యాంగం లో ఉన్న వ్యవస్థలన్నిటిని దెబ్బతీస్తున్నాడన్నారు. రాబోయే రోజుల్లో రాజ్యాంగాన్ని కూడా స్వయంగా మనం ఎంపిక చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీతోనే ప్రమాదం పొంచి ఉందన్నారు. దేశంలోని బిజెపికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్రాల్లో కొన్ని ప్రభుత్వాలకు నిధులు ఇస్తూ, తమకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వాలను మరో రకంగా చూస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజుల్లో మోడీ హటావో దేశ్ బచావో అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఎంతోమంది కార్మికుల పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను ప్రధాని నరేంద్ర మోడీ వచ్చాక నాలుగు కోడ్లుగా చేసి కార్మిక చట్టాలను దొంగలతో కారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం వచ్చాక పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తూ దేశంలో వివిధ కార్మిక సంక్షేమ కొరకు ఏర్పాటు చేసిన బోర్డులను కూడా ఒకే గొడుగు కిందకి తీసుకురావాలని దీని వల్ల నిర్మాణ కార్మికుల కొరకు దేశవ్యాప్తంగా ఉన్న 36 వేల కోట్లను ఇతర కార్మికుల సంక్షేమంటి మళ్లించేందుకు చేస్తున్న కుట్రలు తిప్పి కొట్టాలని కార్మికుల సంక్షేమ బోర్డులకు కొనసాగిస్తూ స్వతంత్రంగా పనిచేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కార్మికులు ఓ చేత జెండా, మరో చేత పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఆహ్వాన కమిటీ అధ్యక్షులు, సభాధ్యక్షులు పానుగంటి పర్వతాలు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి బాలరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, నాయకులు నరసింహ, దేవేందర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శేఖర్ రెడ్డి, మల్లేష్, హరి సింగ్, శ్రీనివాస్, వెంకన్న, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం ఇంటర్వ్యూలు రద్దు..!

**సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్**

**సుల్తానాబాద్, ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ యూనిట్లకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువవికాసం ఇంటర్వ్యూలు అనివార్య కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ తెలిపారు.





# సర్వేల్ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నారాయణపురం,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేల్ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మంచినీటి సమస్య తీరింది.ఈ నేపథ్యంలో గ్రామంలో మంచినీటి అవసరాలపై స్టార్టర్,మోటార్,పైపులు వైరు,ఇతర బోర్ల అవసరాలకు పైపులు సర్వేల్ గ్రామానికి ఇప్పించారు.తమ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించినందుకుగాను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సర్వేలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్,ఎల్లంకి చంద్రయ్య, వెనుముల శంకర్ రెడ్డి, చిలకరాజు రాజు,సుక్క స్వామి,బాజ అంజయ్య, బోల్లమల్ల సత్యనారాయణ,షేక్ అజాజ్,చిలకరాజు శివ,బాలగొని నరేష్,ఎల్లంకి రాజు,పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్,కరోబార్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# సోషల్ మీడియా, ఏఐ పై అప్రమత్తంగా ఉండాలి

- **త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు**
- **అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ**
- **తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని, దీనిపై జర్నలిస్టులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని, అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని, ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు.

**ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం**

ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు. ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా, జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు. సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన, సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**టీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదు**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి, ఏ పార్టీకి అనుకూలం కాదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్, గుండె, కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు. గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్, టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, గాడిపల్లి మధు గౌడ్, పైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్, వరకాల యాదగిరి, కే శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి మోతే వెంకటరెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా శాఖను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.

**తీర్మానాలు**

*** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులందరికీ యుద్ధ ప్రాతిపదికన వినతి పత్రాలు అందించాలని సమావేశం తీర్మానించింది.**

*** సంఘ సంస్థాగత కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర బాధ్యులను జిల్లా ఇన్చార్జిలుగా నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది.**

*** టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు అనుబంధంగా ఉన్న ప్రెస్ క్లబ్ ల కార్యకలాపాలను పరిశీలించేందుకు గాను ఆరుగురు సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది.**

*** ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.**

# విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి...!

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్, ఏప్రిల్21(ప్రజాక్షేత్రం):** డిజిటల్ యుగంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దితేనే విద్యార్థిని, విద్యార్థులు నెరవేర్చుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలలో సోమవారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణతో విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నామని, దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. యూకేజీ విద్యార్థులు ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తూ ఎంతో, అద్భుతంగా మాట్లాడుతున్నారని అభినందించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# ఈస్టర్ పర్వదిన సందర్భంగా ఎఫ్ఎంసి వాలీబాల్ టోర్నమెంట్

**మొయినాబాద్,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మెథడిస్ట్ చర్చ్ అధ్వర్యంలో ఘనంగ వాలి బాల్ టోర్నీలో ఎనమిది టీములు పాల్గొనగా అందులో ది రైజర్స్ టీమ్ విజేతలుగా నిలిచారు.అంకిత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. రన్నర్ గా జుదహిట్స్ నిలిచింది రన్నర్ జట్టుకు మధు ప్రాతినిధ్యం వహించాడు. గత ఐదు సంవత్సరాలుగా ఈస్టర్ సందర్భంగా ఎఫ్ఎంసీ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఈ సంవత్సరం కూడా నూతనంగా ఎన్నికైనటువంటి అంబేద్కర్ సంఘము అధ్యక్షులు డి మహేష్ , ఆర్గనైజర్స్ కే ,శాంతి కుమార్, డి అంకిత్ ,డీ ప్రదీప్, డి రాహుల్ సమక్షంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు .ముఖ్య అతిథులుగా ఫెయిర ్యు మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ మొయినాబాద్ జిల్లా అధికారి రెవరెండ్ పి విజయరావు, అభినవ్ పాస్టర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ దర్శన్,టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షాబాద్ ప్రవీణ్, బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పూసల పరమేష్, మాజీ వార్డ్ మెంబర్ కే శ్రీనివాస్, డి, చంద్రబాబు,డి వరప్రసాద్, జి శ్రీకాంత్, డి శ్రీకాంత్, ఎస్ రాజుకుమార్,కొండల్ ప్రవీణ్, ప్రమోద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రీ ఇల్లంతకుంట బ్రహ్మోత్సవాల హుండీ లెక్కింపు

**ఆలయ చైర్మన్ ఇంగీలే రామారావు**

**జమ్మికుంట,ఏప్రిల్ 21( ప్రజాక్షేత్రం):** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి 2025 వార్షిక బ్రహ్మోత్సవముల' ముగింపు సందర్భంగా ఏప్రిల్ 22వ తేదీ,మంగళవారం ఉదయం 9 గంటలకు,భక్తుల సమర్పించిన హుండీలను లెక్కింపు చేయనున్నారు. ఈ లెక్కింపు దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో పారదర్శకంగానిర్వహించబడుతుందనిఆలయచైర్మన్.తెలిపారుఆలయ చైర్మన్ ఇంగీలే రామారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు డ్రెస్ కోడ్ లుంగీ బనియన్.కు అనుగుణంగా హాజరు కావాలని సూచించారు. హుండీ లెక్కింపు ద్వారా సేకరించే నిధులు ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించబడుతాయి అని వారు తెలియజేశారు.ఈ పుణ్యకార్యానికి భక్తులు అధికంగా హాజరై,తమ సేవా స్ఫూర్తిని వ్యక్తపరచాలని ఆలయ చైర్మన్ రామారావు భక్తులను ఆహ్వానించారు. మరిన్ని వివరాల కోసం ఆలయ కార్యాలయంతో సంప్రదించవచ్చునిధార్మిక సేవే మానవ సేవ" అని వారు తెలిపారు.



# లయన్ ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికైన పోలోజు శ్రీనివాస్ చారి

**చౌటుప్పల్,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** లయన్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా చౌటుప్పల్ విద్యానగర్ కు చెందిన పోలోజు శ్రీనివాసాచారి ఎన్నికయ్యారు.నల్గొండలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో లయన్స్ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల ఈ ఎన్నికను ప్రకటించారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ లో 2015 లో శ్రీనివాస ఆచారి సభ్యుడిగా చేరారు.ఇప్పటివరకు లైన్స్ క్లబ్ కోశాధికారిగా కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పదవులు నిర్వహించారు. లయన్స్ డిసి మెంబర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ జోన్ చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. విద్యానగర్ కాలనీ అభివృద్ధి కమిటీ సాంస్కృతిక కార్యదర్శిగా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం డైరెక్టర్ గా, శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి గా ఎన్నికై వివిధ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.



చౌటుప్పల్ ప్రాంతంలో "దేవి కేబుల్" నిర్వహిస్తూ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు.ఇంటర్నేషనల్ డిస్టిక్ జోన్ చైర్ పర్సన్ గా తనను ఎన్నిక చేసినందుకు డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాలకు,లయన్స్ సభ్యులందరికీ పోలోజు శ్రీనివాసాచారి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని రెడ్లరాపాక గ్రామానికి చెందిన సుంకరి రామలింగం అనారోగ్యంతో ఉండగా, హాస్పిటల్ ఖర్చులకు గాను స్పందించి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్,సిరికొండ జాంగిర్,కందుల నరసింహ, దుబ్బ మహేష్,కందుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకోవాలి

**తహసిల్దార్ బి.అశోక్**

**కొండాపూర్,ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం):** ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను పూర్తి చేసుకోవాలని తహసిల్దార్ అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని హరిదాస్పూర్ ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మ్యాపింగ్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి 4 విడతలుగా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇళ్ల నిర్మాణాలలో సమస్యలు తలెత్తితే అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శాంతి ప్రియ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు జి.నర్సింలు,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





# జై బాబు జై భీమ్ జై సంవిధాన్

**డాక్టర్ అంబేద్కర్ నివాళులు అర్పించిన : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపాలిటీ వట్టి నాగులపల్లి గ్రామం గ్రామంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వట్టి నాగులపల్లి, గౌలిదొడ్డి గ్రామంలో నుంచి భారీ ర్యాలీగా బయలు దేరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..... జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధానాన్ని వివరించాలని ఆయన తెలిపారు. అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ అశోక్ యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెను గౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, నార్సింగి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్, కుమ్మరి శేఖర్, జీ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్ కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



**పెద్దపల్లి, ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**ఈనెల 27 న బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే రజతోత్సవ సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో సోమవారం రజతోత్సవ సభ పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆవిష్కరించి, మీడియాతో మాట్లాడారు. పెద్దపల్లి నియోజకవర్గం నుండి సుమారు పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లనున్నట్లు మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ నేటి బీఆర్ఎస్ పార్టీ, అనాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ సభను తెలంగాణ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభ యావత్ తెలంగాణ చరిత్రలోనే అత్యంత గొప్ప సభ కానున్నదని ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి, ప్రజల్లో ఒక ఉత్సాహాన్ని రేకెత్తించడానికి, ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా పార్టీ ఏర్పడి 25వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా ఈ సభను గొప్పగా నిర్వహించుకోవడానికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి లక్షలాదిగా వారికి వారే సొంతంగా ప్రజలు తరలి రావడానికి ఉన్నారన్నారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా పదివేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఆయా గ్రామాలకు ఇంచార్జ్ లను, వాహనాల వారిగా కూడా ఏర్పాటు చేయడం జరిగిందనీ, పెద్ద ఎత్తున గ్రామాల నుండి ఉత్సాహంగా సభకు వెళ్లడానికి ప్రతి ఒక్కరూ సిద్ధమవుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వారికి వారే ఉత్సాహంతో రజతో సభకు వెళ్లడానికి ముందుకు వస్తున్నారనీ పేర్కొన్నారు. ఒక జాతరకు ఎలాగైతే వెళ్తారో, ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ కార్యక్రమానికి కూడా వెళ్లడానికి ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఈ సభ మన ఆత్మగౌరవ పండుగని ,తెలంగాణ బిడ్డల పండుగని, రజతోత్సవ సభ అంటేనే ఇది మన అందరికీ గుర్తింపు ఇచ్చే సభ కాబట్టి, అందరం తప్పకుండా ఒక క్రమశిక్షణతో ఒక పద్ధతిగా వెళ్లి ఆ సభలో ప్రతి ఒక్కరూ హాజరై మన ప్రియతమ నాయకులు చెప్పే మాటలను విని, క్షేమంగా గ్రామానికి వచ్చి, పార్టీ అధినేత కెసిఆర్ చెప్పిన మాటలను ప్రజలందరితోని మాట్లాడుతూ చర్చ పెడుతూ ప్రజలందరిలో ఉత్సాహాన్ని నింపేందుకు, వాస్తవాలను తెలియజేసేందుకు ముందుండాలన్నారు. కార్యకర్తలు, నాయకులు, తెలంగాణ బిడ్డలందరూ సంతోషంగా వెళ్లి సభను విజయవంతం చేయాలని దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్, పెద్దపల్లి, ఎలిగేడు మాజీ ఎంపీపీలు బాలాజీ రావు, బండారి స్రవంతి శ్రీనివాస్ గౌడ్, తానిపర్తి స్రవంతి మోహన్ రావు, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రాపాక గ్రామానికి చెందిన సుంకరి రామలింగం అనారోగ్యంతో ఉండగా, హాస్పిటల్ ఖర్చులకు గాను స్పందించి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్,సిరికొండ జాంగిర్,కందుల నరసింహ, దుబ్బ మహేష్,కందుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కలిసిన 'గర్వ' అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**

నార్సింగి అల్కాపురి కాలనీ మధ్య దారి మూసివేత విషయంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని 'గర్వ' అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ సోమవారం నాడు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆర్మీ అధికారులు నార్సింగి రేడియల్ రోడ్డు నుండి అల్కాపురి టౌన్షిప్ వరకు వెళ్లే దారిని పూర్తిగా మూసివేసి రాకపోకలు పూర్తిగా నిలిపివేశారని ఆయనకు వివరించారు. ఈ మార్గం ద్వారా చాలా కాలనీలకు కనెక్ట్ అయ్యే రోడ్డును మూసి వేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు ఐదు కిలోమీటర్ల దూరం నుండి చుట్టూ తిరిగి రావాల్సిన పరిస్థితి ఉందని వారు ఆయనకు తెలిపారు. రోడ్డు మూసివేయడం వలన దూరం పెరిగి సమయం వృధా అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ రోడ్డును పునరుద్ధరిస్తే అల్కాపూర్ టౌన్షిప్ కాలనీ తో పాటు పలు కానీ నీళ్లకు సంబంధించిన వేలాది మంది ప్రజలకు ఉపయుక్తంగా మారుతుందని మంత్రితో చర్చించారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యను నికిత పూర్వకంగా వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించి మంత్రి అతి త్వరలో అధికార్లుతో చర్చించి రోడ్డు మార్గాన్ని పునరుద్ధరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ మణుగూరు సిఐ

**సీఐ కి మీడియేటర్ గా వ్యవహరించిన బిగ్ టీవీ రిపోర్టర్**

**భద్రాది జిల్లా: ఏప్రిల్21**మణుగూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సీఐ భూమి కేసులో 4లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు. మణుగూరు సీఐ సతీష్ కుమార్ సోమవారం ఖమ్మం ఏసీబీ అధికారులు వలపన్ని అడ్డంగా పట్టుకున్నారు. సోమవారం ఏసీబీ అధికారులు విషయం తెలుసుకుని మణుగూరు పోలీస్ స్టేషన్ పైఈరోజు సాయంత్రం మెరుపు దాడి చేశారు. మణుగూరు మండల కేంద్రంలో సీఐ సతీష్ కుమార్ గత నెల రోజుల నుంచి ఓ భూమి విషయంలో తల దూర్చి బాధితులను ఇబ్బంది పెడుతున్నట్లుగా తెలిసింది. ఆ భూమి విషయంలో సీఐ సదరు బాధితులను బెదిరించినట్లు తెలుస్తుంది. అయితే సీఐకి మధ్యవర్తిగా మణుగూరు మండల బిగ్ టీవీ రిపోర్టర్ గోపి మీడి యేటర్ గా వ్యవహరించి డబ్బులు వసూళ్లు చేసినట్లు సమాచారం. అయితే భూమి విషయంలో 4లక్షలు రూపాయలు డిమాండ్ చేయగా ఒక లక్ష రూపాయలు సదరు భాదితులు ఇచ్చినట్లు తెలిసింది. ఆ లక్ష రూపాయలు సీఐ తీసుకోవడంతో ఏసీబీ అధికారులు రెడ్ హాండ్ గా రాసాయనిక పరీక్షలు చేసి అభియోగాలకి బలమైన ఆధారాలు సేకరించి పట్టుకున్నారు. సీఐతో పాటు మధ్యవర్తిగా వ్యవహరించినందుకు బిగ్ టీవీ రిపోర్టర్ గోపి పట్టుకున్నారు. వీరిపై కేసు చేయగా సీఐ సతీష్ ని A1, రిపోర్టర్ గోపి A2 గా చేశారు. వీరిపై సెక్షన్లు: 318(4), 329(3) BNS &తెలంగాణ స్టేట్ గేమింగ్ సవరణ చట్టం సెక్షన్ 5 కేసు నమోదు చేశారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి వరంగల్ ఎస్పీఈ, ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.



# అధికారుల సమన్వయ లోపం.. మంత్రుల హెలికాప్టర్ ల్యాండింగ్‌లో పొరపాటు..

**నిజామాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**నిజామాబాద్ రైతు మహోత్సవంలో స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. అధికారుల సమన్వయ లోపంతో ఒకచోట దిగాల్సిన తెలంగాణ మంత్రుల హెలికాప్టర్ మరో చోట దిగింది. వాస్తవానికి నిజామాబాద్ కలెక్టరేట్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ కోసం అధికారులు లాంచ్ ప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. కానీ పైలెట్ మాత్రం ఆ లాంచ్ ప్యాడ్‌పై కాకుండా సభ ప్రాంగణంలో హెలికాప్టర్‌ను ల్యాండ్ చేశారు. అయితే హెలికాప్టర్ ల్యాండింగ్ సమయంలో వీచిన గాలికి స్వాగత వేదిక కూలిపోయింది. పెద్దగా గాలి వీయడంతో జనం, పోలీసులు పరుగులు తీశారు. ఈ ఘటనలో కొందరు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. నిజామాబాద్ రైతు మహోత్సవంలో పాల్గొనేందుకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు హెలికాప్టర్‌లో వచ్చిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# పట్టాలపై విరిగిపడ్డ చెట్టు... రైళ్ల రాకపోకలకు అంతరాయం

**వికారాబాద్, ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండలం మమదాన్ పల్లి గ్రామ సమీపంలో గాలివానకు రైల్వే పట్టాలపై చెట్టు విరిగిపడింది. చుట్టుపక్కల రైతులు అప్రమత్తమై రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో ప్రమాదం తప్పింది. దీంతో కొద్దిసేపు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనంతరం రైల్వే అధికారులు అక్కడికి చేరుకొని రైలు పట్టాలపై పడ్డ చెట్టును తొలగించారు.



# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలన్నిటికీ పరిష్కారం

- రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించింది
- రైతులంతా సద్వినియోగం చేసుకోవాలి
- ఖమ్మం రూరల్ మండల రైతు అవగాహన సదస్సులో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం);**ఖమ్మం రూరల్ లో గత పది ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ధరణి పేరిట రైతులను చాలా ఇబ్బంది పెట్టారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏడాది పాటు ఎంతో శోధించి భూ భారతి చట్టాన్ని రూపొందించారని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కొత్తగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా అసైన్డ్,సీలింగ్, సాదా బైనామా తదితర భూ సమస్యలకు కచ్చితంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు.గతంలో రైతుల గోసలు పట్టించుకున్న నాధుడే లేరని అన్నారు తనకు మాదాపూర్ గ్రామంలో 40 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని కరోనా సమయంలో రెండేళ్లు ఆ గ్రామ వెళ్ళకపోవడంతో వేరే ప్రాంతంలో ఉండే ఒక వ్యక్తిపై కొంత భూమి ఎక్కిందని అప్పట్లో ధరణి ద్వారా సమస్య పరిష్కారం కాకపోవటంతో కోర్టు వరకు వెళ్లాల్సి వచ్చిందని ఇక సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ యం. యల్.సి. బాలసాని, లక్ష్మీనారాయణ జిల్లా ఇన్చార్జి, కలెక్టర్ శ్రీజ,అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,ఆర్డిఓ నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మద్ది మల్లారెడ్డి, మారెమ్మ గుడి ఛైర్మన్ వీరారెడ్డి,సంఘమేశ్వర స్వామి ఛైర్మన్ మద్ది వీరారెడ్డి, బుజంగారెడ్డి ఏ. యం. సి డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి , మద్ది కిశోర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు బోడ వెంకన్న,పేరుమళ్ళ రవి, ధరవత్ బాబు,తేజవత్ పంతులు,బానోత్ పాప నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# 22,23వ తారీకు లో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం):**

22,23 వ తారీకులో పౌర సరఫరా శాఖ పోలవరం నియోజకవర్గంలో మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ పోలవరం నియోజకవర్గం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లకు తగిన చర్యలు మరియు ఏ అంతరాయం కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుట్టాయి గూడెం: ఐటీడీఏ K.R. పురం లో పౌరసరఫరా శాఖ మంత్రివర్యులు పర్యటన నిమిత్తం ఐటీడీఏ లో పిఓ రాములు నాయక్ సమక్షంలో అన్ని డిపార్ట్మెంట్ వారితో అత్యవసర సమావేశం చేశారు.రేపు మంత్రి పర్యటన దృష్ట్యా ఎలాంటి అంతరాయం కలవకుండా ,సెక్యూరిటీ విషయంలో చాలా జాగ్రత్తగా ,అప్రమత్తంగా ఉండాలని పోలీస్ డిపార్ట్మెంట్ వారినికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,కార్యదర్శి గద్దమనుగు రవి, కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందులతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

**చైతన్యపురి ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** ఆర్థిక ఇబ్బందులు వెంటాడడంతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన హస్తినాపురం లో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హస్తినాపురం డివిజన్ లోని టీచర్స్ కాలనీలో ఆకుల దీపిక(38) తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె నాగోల్ పోలీస్ స్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తన ఇంట్లో సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. భర్త రవికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






## భర్తను చంపి పూడ్చిపెట్టిన భార్య..
# కేపీహెచ్ బీలో దారుణం

- చెల్లెలుతో కలిసి భర్తకు కరెంట్ షాక్ ఇచ్చి హత్య
- పనికి వెళ్లి తిరిగిరాలేదని నమ్మించే యత్నం
- భార్య, భర్త.. ఇద్దరికీ వివాహేతర సంబంధాలు

**హైదరాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ లోని కేపీహెచ్ బీ కాలనీలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళ తన చెల్లెలి సాయంతో కట్టుకున్న భర్తను తుదముట్టించింది. కరెంట్ షాక్ ఇచ్చి చంపి, మృతదేహాన్ని పూడ్చిపెట్టింది. అనంతరం చుట్టుపక్కల వారిని నమ్మించేందుకు కట్టుకథలు అల్లింది. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు విచారణ చేపట్టగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కేపీహెచ్ బీకి చెందిన సాయిలు, కవిత దంపతులు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈ దంపతులు మనస్పర్థలతో విడివిడిగా ఉంటున్నారు. భార్యకు, భర్తకు ఇద్దరికీ వివాహేతర సంబంధాలు ఉన్నాయి. అయితే, తరచుగా భార్య ఉంటున్న ఇంటికి వచ్చి సాయిలు వేధింపులకు పాల్పడే వాడని సమాచారం. దీంతో విసిగిపోయిన కవిత భర్తను వదిలించుకోవాలని నిర్ణయించుకుంది. ఇందుకు చెల్లెలు, చెల్లెలి భర్త సాయం తీసుకుంది. ముగ్గురూ కలిసి ప్లాన్ చేసి సాయిలును కరెంట్ షాక్ తో చంపేశారు. ఆపై గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని పాతిపెట్టి కవిత సొంతూరుకు వెళ్లిపోయింది. సాయిలు గురించి అడిగిన వారికి కట్టుకథలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేసింది. పనికి వెళ్లి తిరిగిరాలేదని చెప్పింది. అయితే, కవిత తీరు అనుమానాస్పదంగా ఉండడంతో సాయిలు బంధువులు పోలీసులను ఆశ్రయించారు. వారి ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులు.. కవితను ప్రశ్నించగా నేరం అంగీకరించింది. పోలీసులు కవితను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో కలిసి భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారినీ దర్శించుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కుమార్తె,తెలంగాణ రాష్ట్ర జాగృతి.అధ్యక్షురాలు,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తో కలిసి భద్రాచలం శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారినీ దర్శించుకున్నారు.ముందుగా ఆలయం వేద పండితులు మరియు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి నీ దర్శించుకున్న వారు ఆలయం లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసారు.దర్శనం అనంతరం శ్రీ లక్ష్మి తాయారమ్మ వారి ఆలయంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు,మాజీ ఎమ్మెల్యే లు చంద్రవంతి,హరిప్రియ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉద్యమకారులు, జాగృతి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గెస్ట్ ఫ్యాకల్టీతో నడిపిస్తే యాక్షన్

- అదనపు ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ప్రభుత్వం ఆదేశం
- వైద్య విద్యలో నాణ్యత ప్రమాణాలు పాటించాల్సిందే
- మెడికల్ కాలేజీల రివ్యూలో మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**
ప్రైవేట్ మెడికల్ కాలేజీలను గెస్ట్ ఫ్యాకల్టీలతో నడిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. సోమవారం సచివాలయంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీల మేనేజ్మెంట్స్, డీన్స్, ప్రిన్సిపాల్స్‌తో మంత్రి రివ్యూ నిర్వహించారు. మెడికల్ ఎడ్యుకేషన్ నాణ్యత ప్రమాణాలు, ఎన్ఎంసీ నిబంధనలు, ఫాకల్టీ, అటెండెన్స్, ఫీజులు తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఘోస్ట్ ఫాకల్టీని పెట్టి నడిపించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాంటి చర్యలు వల్ల వైద్య విద్య ప్రమాణాలు దిగజారుతాయన్నారు. తెలంగాణ డాక్టర్లకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరు ఉందన్నారు. ప్రపంచంలోని ఎన్నో ప్రఖ్యాత మెడికల్ ఇనిస్టిట్యూట్సను ఇక్కడ చదువుకున్న డాక్టర్లు లీడ్ చేస్తున్నారన్నారు. ఇక్కడి వైద్య విద్య ప్రమాణాల వల్లే అది సాధ్యమైందన్నారు. 'వైద్య విద్యలో నాణ్యత ప్రమాణాలు తగ్గితే ప్రజల ప్రాణాలకే ముప్పు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుంది. నాణ్యత ప్రమాణాలు పాటించని కాలేజీల విషయంలో కఠిన చర్యలు తీసుకుంటాం. పిల్లలకు కచ్చితంగా స్టైఫండ్ చెల్లించాలి. అదనపు ఫీజుల కోసం స్టూడెంట్స్‌ను ఇబ్బంది పెట్టినా, అడ్వాన్స్‌గా ఫీజులు కట్టాలని ఒత్తిడి చేసినా ఉపేక్షించేది లేదు' అని మంత్రి రాజనర్సింహ హెచ్చరించారు. ఎన్ఎంసీ నిబంధనల విషయంలో కాలేజీలు లేవనెత్తిన సమస్యలను, ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని మంత్రి పేర్కొన్నారు.



# మధిర నియోజకవర్గంలో జాబ్ మేళా ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

**ఖమ్మం,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** మధుర నియోజకవర్గంలో జాబ్ మేళాను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆ కొద్దిమందికే ఉద్యోగాలు దొరికాయి. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు,ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పన ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు 3 ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం,జాబ్ మేళాలు 5 లక్షల మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి యువత రాష్ట్ర వనరులు,వారు రాష్ట్ర భవిష్యత్తుకు,జీడీపీ పెరుగుదలకు,కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు.. యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహశక్తులకు దూరంగా ఉండాలి, చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా చూసుకోవాలనీ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎక్స్‌ప్రెస్‌వే నుంచి పడిన వ్యక్తి..
# ప్రాణాలతో బయటపడ్డాడు

**హైదరాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**
హైదరాబాద్‌లోని అత్తాపూర్‌లోని పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే నుంచి పడిపోవడంతో తాగిన వ్యక్తికి తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. ఈ సంఘటన 100వ నంబర్ పిల్లర్ సమీపంలో జరిగింది. ఆ వ్యక్తిని రక్షించే ముందు వైర్‌కు ప్రమాదకరంగా వేలాడుతూ కనిపించాడు. మత్తులో ఉన్న వ్యక్తి పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే వెంట వైర్‌ను పట్టుకోవడానికి వేలాడుతున్నట్లు బయటకు వచ్చిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమీపంలోని కార్ డెకర్ యజమాని త్వరగా చర్య తీసుకొని అతను పడిపోతుండగా సురక్షితంగా పట్టుకోవడానికి కార్ బాడీ కవర్‌ను అందించడంతో అతని ప్రాణాలను కాపాడాడు. అదృష్టవశాత్తూ అతినికి పెద్ద గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.





# భూభారతితో రైతన్నకు న్యాయం

**హైదరాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**
భూభారతి ద్వారా ప్రతి సాగు రైతుకు న్యాయం జరుగుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం భూభారతి తీసుకొచ్చిందని చెప్పారు. సోమవారం దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ జూన్ 2 నుంచి ప్రతి గ్రామానికి తహసీల్దార్ అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6వేల మంది లైసెన్స్డ సర్వేయర్లను నియమించనున్నామని మంత్రి చెప్పారు. 'ప్రతి మనిషికి ఆధార్ లాగే భూ ఆధార్ కార్డుని అందజేసి ఖాతా నంబర్‌ను ఇస్తాం. సాదా బైనమాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదు. కానీ, భూభారతిలో దీనిని పరిష్కరిస్తాం. ప్రతి పేదవాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిందే భూభారతి చట్టం. గతంలో పట్టాలు ఇచ్చిన డీలిమిటేషన్ అటవీ భూములను పరిశీలించి ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులను గుర్తించి సమస్యలు పరిష్కరిస్తాం. పునరావాస కాలనీలో ఏర్పాటు సందర్భంగా ఒకచోట నుంచి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భాల్లో రైతులకు ఇచ్చిన భూములను డీలిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు ఉన్నాయి. ఈ విషయంలో సమస్యలు లేకుండా చేసేందుకే కొత్త భూభారత్. మా ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించే ప్రభుత్వం, చేతల ద్వారా చేపించి నిరూపిస్తాం' అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

**ఆ మాత్రం అవగాహన లేకపోతే ఎలా?**

రెవెన్యూ అధికారుల తీరుపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూభారతిపై అవగాహన సదస్సులో రైతులు తమ భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఏళ్లుగా సమస్యలు తీరడం లేదని, అధికారుల చుట్టూ తిరగడం తప్ప సమస్య పరిష్కారం కావట్లేదని మంత్రికి రైతులు మొరపెట్టుకున్నారు. రైతులు ఫిర్యాదుతో దేవరకొండ ఆర్డీవో రమాణా రెడ్డి, తహసీల్దార్‌లను మంత్రి ప్రశ్నలు అడగగా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో రెవెన్యూ డివిజన్‌పై ఏమాత్రం అవగాహన లేకుండా ఎలా ఉన్నారని ఆర్డీవోపై పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్‌పై పట్టులేకపోవడం ఏంటి?, ఆరు నెలలుగా పనిచేస్తున్నారు కదా? ఏం తెలుసుకున్నారు? అధికారులు తీరు మార్చుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యాయమైన సమస్యలు ఉంటే అధికారులే ఇంటికొచ్చి సమస్యలు పరిష్కరిస్తారని రైతులకు మంత్రి హామీ ఇచ్చారు.



## జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో అక్కమ్మ కోనేరుని పర్యవేక్షించిన మున్సిపల్ ఛైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి

**ఏలూరు,చింతలపూడి,ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో అక్కమ్మ కోనేరుని మున్సిపల్ ఛైర్స్ పర్సన్ బత్తిన నాగలక్షి పరిశీలించారు.అక్కమ్మ కోనేరు డెవలప్మెంట్ పనులను మున్సిపల్ ఛైర్స్ పర్సన్ పర్యవేక్షణ చేశారు. వీలైనంత త్వరగా డెవలప్మెంట్ పూర్తి చేయాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరమణ, మున్సిపల్ ఏఈ,27వ వార్డు కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్షి. నాయకులు బత్తిన చిన్న,నేట్రు గణేష్,పెసర గంటి త్రిమూర్తులు,కంచుమర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం

- కేవశ్ పురం ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం
- కర్మాగారంలో భారీగా ఎగిసిపడుతున్న మంటలు
- 14 అగ్నిమాపక యంత్రాలతో రంగంలోకి అగ్నిమాపక సిబ్బంది

**న్యూఢిల్లీ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):** దేశరాజధాని ఢిల్లీ కేశవ్ పురం ప్రాంతంలోని ఒక కర్మాగారంలో సోమవారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఆ కర్మాగారం లారెన్స్ రోడ్డులో ఉంది. స్థానికుల సమాచారం అందిన తర్వాత 14 అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. సీనియర్ అధికారులు కూడా మంటలు చెలరేగిన ప్రదేశానికి చేరుకున్నారు. ప్రస్తుతం అగ్నిమాపక చర్యలు కొనసాగుతున్నాయి. మంటల వీడియో కూడా ఆన్‌లైన్‌లో కనిపించింది. వీడియోలో, నల్లటి పొగ ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టడం కనిపించింది. స్థానికులను భయాందోళనకు గురిచేసింది. ఈ అగ్నిప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం అయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



## జిల్లాలో అనుమతులు లేకుండా,
# పుట్ట గొడుగుళ్ళ మైక్రో ఫైనాన్స్

**పట్టించుకోని జిల్లా ఐకేపీ సెర్ప్ అధికారులు, చోద్యం చూస్తున్న బ్యాంకు అధికారులు.**

**వికారాబాద్ ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**
జిల్లా కేంద్రం లోని తాండూర్ పరిగి వికారాబాద్ కొడంగల్ నియోజకవర్గాలలోని గ్రామాలలో విచ్చల విడిగా మైక్రో ఫైనాన్స్ లు వెలిశాయి. గ్రామాలలో కొందరు వ్యక్తులను పరిచయం చేసుకొని, మహిళలను 10 మందిని కలిపి గ్రూప్ ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి 50,000 రూపాయల నుండి 1,00,000 లక్ష రూపాయల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతుంది. అన్నపూర్ణ ఫైనాన్స్, గ్రామీణ కోట, ఫిన్ కేర్, చైతన్య, వివిధ పేర్లు గల ఫైనాన్స్ ల మేనేజర్ లు గ్రామాలలో తిరుగుతూ, మహిళా సంఘాల సభ్యులకు అప్పులు ఇచ్చి, వారం రోజులకు, 15 రోజులకు, నెల రోజులకు, వెళ్లి అప్పులు రికవరీ చేసుకుంటున్నారు. కొందరు పేదవారు పేమెంట్ చేసే సమయంలో డబ్బులు లేకుంటే వాళ్ళను మైక్రో ఫైనాన్స్ అధికారులు వేధింపుకు గురి చేస్తున్నారని పలువురు మహిళలు కొన్ని దినపత్రికల వాళ్లకు సమాచారం ఇవ్వడం జరిగింది. అసలు ఈ ప్రైవేట్ మైక్రో ఫైనాన్స్ డబ్బులు గ్రామలలో ఇవ్వడానికి జిల్లా అధికారులు ఎవరైనా అనుమతి ఇచ్చారా, బ్యాంకు అధికారులు అనుమతి ఇచ్చారా అనే కోణంలో పూర్తి స్థాయిలో విచారణ చేయ్యాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన వుంది, ఇప్పటికే, ఐకేపీ సెర్ప్ అధికారులు బ్యాంకులలో మహిళా సంఘాలకు పావలా వడ్డీలకే లక్షలు లక్షల రుణాలు ఇప్పిస్తున్నారు, బ్యాంకు లేకాకుండా శ్రీనిధి ద్వారా కూడా రుణాలు ఇప్పిస్తున్నారు,ఇట్టి డబ్బులు సరిపోక ప్రయివేట్ మైక్రో ఫైనాన్స్ లను ఆశ్రయిస్తున్న మహిళా సంఘం సభ్యులు. కొందరు మైక్రో ఫైనాన్స్ అధికారుల వేధింపులు భరించలేక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని పబ్లిక్ సమాచారం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా అధికారులు స్పందించి, జిల్లా లోని మైక్రో ఫైనాన్స్ ల ఆగడాలు అరికట్టేలా ఒక చూపు చూడాలని, తగు చర్యలు తీసుకొని మహిళా సంఘాల సభ్యులకు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





# మండల విద్యా అధికారి మురళీమోహన్ పదవి విరమణ

**నార్సింగి ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం)**

నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రిన్సిపాల్, ఇన్చార్జి మండల విద్యా అధికారి మురళీమోహన్ పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణ చందర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్య అధికారి రాధా కిషన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నెల 31 న పదవీ విరమణ పొందుతున్న మురళీమోహన్ కు మండల తహశీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ ఆనంద్, జిల్లా విద్యాధికారి రాధా కిషన్, వివిధ మండలాల వైద్యాధికారులు, జడ్పీహెచ్ఎస్ సిబ్బంది, మండల పరిధిలోని వివిధ పాఠశాల సిబ్బంది, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు జ్ఞాపికలు, శాలువాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీ.ఈ.ఓ, తహశీల్దార్, ఎంపిడిఓ, సంఘాల నాయకులు తదితరులు మురళీమోహన్ విద్యా రంగానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. వక్తలు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో నియుక్తమవడం, పదోన్నతులు పొందడం, విరమణ అనే మూడు దశలు ఉంటాయని, అన్నిట్లో బాధాకరమైన అంశం అన్ని ఒడిదుడుకులను, సవాలను ఎదురుకుని ఉద్యోగ భాధ్యత నిర్వర్తిస్తూ కూడా పదవీ విరమణ పొందడం అని అన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్ నియుక్తుడయినప్పటి నుంచి విద్యా రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, పదవీ విరమణ అనంతరం ఆయన జీవితం ఆయూర్ ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో కొనసాగాలని కోరారు. అనంతరం మురళీ మోహన్ మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితంలో ఉన్నత పదవులను పొందడానికి, ఉద్యోగ జీవితం సజావుగా సాగడానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ విరమణ బాధిస్తున్నపటికి తప్పదని, ఉద్యోగ జీవితం ప్రసాదించిన అనుభూతులను, తీపి జ్ఞాపికలను నెమరువేసుకుంటూ శేష జీవితం గడుపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.ఓ సుదర్శన్ మూర్తి, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మధు మోహన, ఏంఎన్ఓ రామ కృష్ణ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, వివిధ మండలాల విద్య అధికారులు, మండల పరిధి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి మళ్ళీ బండి నడిపితే జైలుకే..!

- మెదక్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో చిక్కిన 36 మంది.
- కోర్టులో జరిమానా..
- పోలీస్ స్టేషన్ లో అవగాహన
- పట్టణ సీఐ నాగరాజు

**మెదక్ ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం)**మద్యం సేవించి మరో సారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో చిక్కితే జైలుకే వెళ్తారని మెదక్ పట్టణ సీఐ నాగరాజు హెచ్చరించారు. మెదక్ పట్టణంలో మద్యం సేవించి వాహనం నడిపిన 36 మందికి కోర్టులో జరిమానా విధించారు. జరిమాన చెల్లించిన వారికి సోమవారం మెదక్ పట్టణం పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రాణాలే పోయే ప్రమాదం ఉందని, ఇటీవల జరిగిన చాలా వరకు ప్రమాదాల్లో మద్యం తాగి నడపడం వల్లే జరిగిందన్నారు. మీరు మద్యం సేవించి నడపడం వల్ల వేరే వారు ప్రమాదానికి గురై కుటుంబాల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగిన వారిపై తమకు ఎలాంటి కక్ష్య లేదని, తాగి వాహనాలు నడపడం వల్లే కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం జరిమానాతో మాత్రమే వదిలి వేస్తున్నామని, మళ్ళీ మద్యం తాగి వాహనాలు నడిపి చిక్కితే జైలు కే వెళ్తారని హెచ్చరించారు. అందరి వీడియోలు తమ వద్ద ఉన్నాయని, మరో సారి డ్రంక్ అండ్ డ్రైవ్ లో చిక్కితే కేసు నమోదు చేసి జైలు కు పంపిస్తామని చెప్పారు. ఇంకనైనా మార్పు తెచ్చుకొని తాగి వాహనాలు నడిపించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రజావాణిలో కానరాని అధికారులు

**నార్సింగి ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం)**

నార్సింగి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం ఈ వారం కూడా జరిగింది. ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన 14 శాఖల అధికారులు తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై, మండల విద్యాధికారి, మండల వ్యవసాయ అధికారి, మండల వైద్య ఆరోగ్య అధికారి, పశు వైద్యాధికారి, ఐకెపి, మిషన్ భగీరథ ఏఈ, పంచాయతీరాజ్ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ, ఇరిగేషన్ ఏఈ, ఐసిడిఎస్ సూపర్వైజర్ తప్పకుండా హాజరు కావాల్సి ఉండగా ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి తహశీల్దార్ షేక్ కరీం, ఎంపీడీవో ఆనంద్, వ్యవసాయ అధికారి యాదగిరి, ఏపీఎం అశోక్ మాత్రమే హాజరయ్యారు. మిగతా శాఖల అధికారులు ప్రజావాణి కి గైర్హాజరయ్యారు. రాష్ట్ర ప్రజల సౌకర్యార్ధం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తొలుత ప్రతి జిల్లాలో నిర్వహిస్తూ, అనంతరం మరింత సౌకర్యం కలిగేలా జిల్లా కలెక్టర్ల ను ఆదేశించి, ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగేలా ఆదేశించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ కొందరు అధికారులు తమ విధులు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజావాణి లో దరఖాస్తు చేసుకోవాల్సిన వారు మళ్ళీ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పోవలసి ఉంటుందా? అధికారుల గైర్హాజరు పై తహశీల్దార్ షేక్ కరీం ను వివరణ కోరగా ప్రతి సోమవారం జరిగే ప్రజా వాణి కార్యక్రమానికి అన్ని శాఖల మండల అధికారులు తప్పకుండా హాజరు కావాల్సి ఉన్నా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరవుతున్నారని అన్నారు. మిగతా అధికారులు తాము క్షేత్ర స్థాయి పర్యటన, ఇతరత్రా పనులలో లో ఉన్నామని అంటున్నారని, ప్రతి సోమవారం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 వరకు జరిగే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలు, ఇతరత్రా పనులు మిగతా రోజులలో చూసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం పై అధికారుల నిర్లక్ష్యం సహించబోమని, ఇకపై తప్పకుండా హాజరు కావాలని ఆజ్ఞాపించారు.





# బడి పిల్లల రచనల పుస్తక ఆవిష్కరణ...

**మెదక్ ఏప్రిల్ 21 (ప్రజాక్షేత్రం)**విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. సోమవారం హవేలీ ఘనపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హవేలీ ఘనపూర్ అమృత గుళికల (బడి పిల్లల రచనలు) పుస్తక ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఆడెపు కరుణాకర్ తో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, మండల విద్యాధికారి మధుమోహన్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి, కవి గాయకుడు వరుకోలు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు పిల్లలతో తల్లి ఆత్మహత్యాయత్నం..

**తల్లిని కాపాడిన స్థానికులు**
**పిల్లలు ఇద్దరు మృతి**

**తూప్రాన్, ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం)**

తల్లి తన ఇద్దరు పిల్లలతో కలిసి హల్దివాగులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటనలో ఇద్దరు పిల్లలు మృతిచెందగా తల్లిని స్థానికులు కాపాడిన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. తూప్రాన్ ఎస్సై శివానందం కథనం ప్రకారం శివంపేట మండలం దంతానపల్లికి చెందిన మమత కు మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన స్వామి తో పదేళ్ళ క్రితం పెళ్లయింది. వీరికి ఇద్దరు పిల్లలు తేజస్విని (5), పూజిత (7) కూతుర్లు ఉన్నారు. కొన్నేళ్ల క్రితం మమత భర్త స్వామి చనిపోవడంతో మమత ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి గారి ఊరు దంతాలపల్లి లోనే నివాసం ఉంటోంది.కుటుంబ సమస్యల కారణంగా సోమవారం ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన తల్లి మమత తూప్రాన్ వెంకటరత్నాపూర్ శివారులోని హల్దీ వాగులో ఇద్దరు పిల్లలతో కలిసి దూకి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. వీరు హల్ది వాగులో దూకేది గమనించి స్థానికులు వచ్చేసరికి పిల్లలిద్దరు వాగులో మునిగి చనిపోగా తల్లి ఒడ్డుపై ఏడుస్తూ కూర్చుంది.స్థానికులు పిల్లలను గమనించి నీటిలో నుండి ఒడ్డుకు డెడ్ బాడిలను తీసుకొచ్చారు. పిల్లల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. సంఘటన స్థలాన్ని తూప్రాన్ డిఎస్పి వెంకటరెడ్డి,సీఐ రంగాకృష్ణ లు పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.కాగా కుటుంబ సభ్యలకు శివంపేట మాజి జెడ్పిటిసి పబ్బా మహేష్ 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.







# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత


**కౌడిపల్లి, ఏప్రిల్ 21(ప్రజాక్షేత్రం):**మండల పరిధి భుజరంపేట పంచాయతీ పరిధి ఎర్రమట్టి తండాలో సోమవారం మండలంలోని వెల్మకన్న, తిమ్మాపూర్, పాంపల్లి తదితర గ్రామాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నరసాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సార్ రామా గౌడ్, యువ నాయకులు పోల నవీన్ కుమార్, శ్యాంసుందర్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి**

**తూప్రాన్, ఏప్రిల్ 21,(ప్రజాక్షేత్రం)**వడ్ల అమ్మేటప్పుడు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని తూప్రాన్ ఉమ్మడి మండల పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన తూప్రాన్ మండలంలో వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఉమ్మడి మండలంలో ఆరు కొనుగోలు సెంటర్లను ప్రారంభించామన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్మాలన్నారు. దళారులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్మిన 48 గంటల్లో వారి అకౌంట్లో నగదు జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ మాజీ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, కావేరి వెంకటరెడ్డి, భగవాన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ధనరాజ్, జావేద్ పాషా, అజార్, సత్యనారాయణ, రఘుపతి, నర్సింగరావు తదితరులున్నారు.





# రిలీజ్‌కు ముందే మా సినిమా బ్రేక్ ఈవెన్ అయింది



మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన రూటు మార్చి తొలిసారి నాగసాధువుగా నటించిన చిత్రం 'ఓదెల2'. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్‌గా సంపత్ నంది సూపర్ విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తోంది. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ ముఖ్యమైన పాత్రలు పోషించిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులకు పరమశివుడి దర్శనం కల్పించింది. సినిమా చూసిని ప్రతి ప్రేక్షకుడూ డివైన్ ఫీల్‌తో బయటకు వచ్చి ఎంతో గొప్పగా మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రసాద్ ల్యాబ్స్‌లో డివైన్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో.. నిర్మాత మధు మాట్లాడుతూ..''ఓదెల2'లో యాక్ట్ చేసిన నటీనటులందరికీ ధన్యవాదాలు. సంపతి నంది గారు, నేను కలిసి ఒక మంచి సినిమా చేయాలని అనుకున్నాం. అనుకున్నట్లుగానే మంచి భక్తిభావం ఉన్న సినిమాను తీశాం. ఈ సినిమా ద్వారా కాశీని చూశాం. మహాకుంభమేళాలో టీజర్ లాంచ్ చేశాం. ఈ సినిమా ద్వారా నా లైఫ్‌లో ఎన్నో మిరాకిల్స్ జరిగాయి. ఈ సినిమా గురించి కొన్ని రివ్యూస్ చూసి నా చాలా ఆశ్చర్యపోయా. ప్రేక్షకులంతా సినిమా బాగుందని అంటుంటే.. రివ్యూయర్స్ కొంతమంది మాత్రం నెగిటివ్‌గా రాశారు. అది మంచి పద్ధతి కాదు. ఈ రివ్యూస్ ఏంటో.. ఈ సినిమా ప్రపంచం ఏంటో నాకు కొత్తగా అనిపిస్తోంది. రివ్యూయర్స్ కంటే ప్రేక్షకుల ఫీలింగ్ మాకు ముఖ్యం. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ చాలా బాగుందని చెప్తున్నారు. అందుకే అందరూ థియేటర్‌కు వచ్చి డివైన్ ఫీల్‌ను ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నా'' అన్నారు.


డైరెక్టర్ అశోక్ మాట్లాడుతూ..''సినిమా బాగుంటేనే కలెక్షన్స్ పెరుగుతాయి. సినిమా బాగుంటేనే మౌత్ టాక్ స్ప్రెడ్ అవుతుంది. అది మా ఓదెల2కి జరుగుతోంది. రివ్యూస్ అనేది ఒకరి అభిప్రాయం. కానీ మేము సినిమా తీసింది అందరికోసం. కచ్చితంగా చూడండి. అందరికీ నచ్చుతుంది.'' అని చెప్పారు.

# ఇటలీలో ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. కొంత కాలంగా సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. భారీ ప్రాజెక్టులతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆయన.. మరో రెండేళ్ల పాటు క్షణం తీరిక లేకుండా గడపనున్నారు. ఇప్పటికే అనేక సినిమాలను లైన్ లో పెట్టేశారు. ఇప్పుడు ఒక్కొక్క ప్రాజెక్టును పూర్తి చేసుకుంటూ వస్తున్నారు డార్లింగ్. అయితే ఇప్పుడు ప్రభాస్ వెకేషన్ లో ఉన్నారని తెలుస్తోంది. ఇటలీలోని ఓ ఏరియాలో సేద తీరుతున్నట్లు సమాచారం. వేసవి ముగిసే వరకు అక్కడే ఉంటారని టాక్ వినిపిస్తోంది. మే నెల చివర్లో మళ్లీ ఆయన ఇండియాకు తిరిగి వస్తారని వినికిడి. ఇటలీలో ఇప్పుడు ఫుల్ కూల్‌గా ఉంటుందన్న విషయం తెలిసిందే. దీంతో అక్కడ చిల్ అవుతున్నారట. ఇక ఇటలీలో ప్రభాస్ కు ఓ కాస్ట్లీ ప్రాపర్టీ ఉందని, అక్కడే ఎప్పుడు గడుపుతుంటారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. షూటింగ్ షెడ్యూల్స్ మధ్య బ్రేక్స్ లో ప్రభాస్ ఎప్పటికప్పుడు ఇటలీ వెళ్తూనే ఉంటారు. అక్కడ రిలాక్స్ అయ్యి.. మళ్లీ హైదరాబాద్ కు తిరిగి వస్తుంటారు. అయితే ఇటలీలో తన అభిరుచులకు అనుగుణంగా ప్రాపర్టీ కొన్నారని టాక్. అదే సమయంలో ప్రభాస్ ప్రస్తుతం అటు మారుతి రాజా సాబ్.. ఇటు హను రాఘవపూడి సినిమాలను పూర్తి చేస్తున్నారు. హారర్ కామెడీ జోనర్ లో తెరకెక్కుతున్న రాజా సాబ్ సినిమా షూటింగ్ ఇంకా కొద్ది రోజుల మాత్రమే పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. కొన్ని పాటల తోపాటు చాలా తక్కువ టాకీ పార్ట్ మాత్రమే బ్యాలెన్స్ ఉందని సమాచారం. పనులు ఇంకా చాలా ఎక్కువ ఉన్నాయి. పీరియాడికల్ యాక్షన్ జోనర్ లో రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ కొద్ది రోజుల క్రితమే మొదలైంది.

## జంధ్యాల, ఈవీవీ స్టైల్ ఇంద్రగంటి మార్క్

# సారంగపాణి జాతకం



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం'. ప్రియదర్శి, రూపా కొడువయూర్ హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన విశేషాలివే..

'సారంగపాణి జాతకం'లో అన్ని రకాల అంశాలు ఉంటాయి. యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లర్, కామెడీ, లవ్ ఇలా అన్ని రకాల అంశాలుంటాయి. ఇంద్రగంటి గారు కథను చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. థియేటర్లో అందరూ హాయిగా నవ్వుకునేలా ఈ చిత్రం ఉంటుంది. ఓ ఫుల్ లెంగ్త్ కామెడీ మూవీ చేయాలనే లోటు ఈ చిత్రంతో తీరిపోయింది. జంధ్యాల గారితో ఇలాంటి ఓ పూర్తి వినోదాత్మక సినిమా చేయలేదే? అనే లోటు ఇప్పుడు తీరిపోయింది. కొన్ని చిత్రాలు ఆడియెన్స్‌కి ఎప్పుడూ గుర్తుండిపోతాయి. అలా ఈ 'సారంగపాణి జాతకం' చాలా కాలం పాటు గుర్తుండే చిత్రం అవుతుంది.

'జెంటిల్ మాన్, సమ్మోహనం' తరువాత మా కాంబోలో హ్యాట్రిక్ హిట్ రాబోతోంది. మోహనకృష్ణ రాసిన కథ, కథనం ప్రతీ ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీతో పాటుగా యూత్ ఆడియెన్స్ అందరినీ మెప్పిస్తుంది. సినిమా చాలా బాగా వచ్చింది. ఎంతో కష్టపడి ఈ చిత్రాన్ని తీశాం. సరైన థియేటర్లు దొరకాలనే ఉద్దేశంతో కాస్త లేటుగా వస్తున్నాం. మంచి సీజన్ దొరకాలనే ఇప్పటి వరకు ఆగాం. సమ్మర్ హాలీడేస్ స్టార్ట్ అయ్యాయి. ఇదే మంచి సీజన్ అనుకుని మేం ఏప్రిల్ 25న వస్తున్నాం. సమ్మర్‌లో వినోదాన్ని పంచేందుకు మా చిత్రం రాబోతోంది.

సారంగపాణి జాతకం చిత్రం ఇప్పటికే చాలా మందికి చూపించాం. అందరూ అద్భుతంగా ఉందని అన్నారు. ఫస్ట్ హాఫ్ పూర్తిగా వినోదాత్మకంగా సాగుతుంది. ఇక ద్వితీయార్థం నెక్స్ట్ లెవెల్లో ఉంటుంది. జాతకం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. చాలా ఇంట్రెస్టింగ్‌గా, సస్పెన్స్‌గా ఉంటుంది. అలా అని మరీ అంత అన్‌ప్రిడిక్టబుల్‌గా ఏమీ ఉండదు. అందరినీ హాయిగా ఎంటర్టైన్ చేసేలా మాత్రం ఉంటుంది.

ప్రస్తుతం ఉన్న ట్రెండ్‌కు తగ్గట్టుగా ఈ చిత్రాన్ని మల్చాలని అనుకున్నాం. జంధ్యాల గారి కామెడీ, ఈవీవీ గారి స్టైల్, ఇంద్రగంటి మార్క్ ఇలా అన్నీ ఉండేలా.. అందరినీ మెప్పించేలా, అందరికీ రీచ్ అయ్యేలా సినిమాను ప్లాన్ చేశాం. ఏప్రిల్ 18న సరైన థియేటర్లు దొరకడం లేదనే ఏప్రిల్ 25కి వచ్చాం. ఈ మూవీని ఏప్రిల్ 25న చాలా పెద్ద ఎత్తున రిలీజ్ చేస్తున్నాం. ఓవర్సీస్‌లోనూ 220 థియేటర్లకు పైగానే గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం.

# రెండో పెళ్లికి గ్రీన్ సిగ్నల్



టాలీవుడ్ టాప్ హీరోయిన్ సమంత .. హీరో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఇక వీరిద్దరి కాంబినేషన్‌లో ఎన్నో హిట్ సినిమాలు కూడా వచ్చాయి. నాగ చైతన్య, సమంతలు 2017లో వివాహం చేసుకున్నారు. అయితే కొన్నాళ్లకే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఈ జంట అక్టోబర్ 2021లో విడిపోతున్నట్లు ప్రకటించారు. ఇండస్ట్రీలో బెస్ట్ జోడిగా ఉంటారనుకునేలోపే వీరు విడిపోయారు. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. విడాకుల తర్వాత సమంత ఒంటరికి ఉంటున్నారు. నాగ చైతన్య శోభితను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతానికి వీరిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. ఇక ఇదిలా ఉంటే.. సమంత రెండో పెళ్లి గురించి కూడా అనేక కథనాలు వైరల్ అవుతున్నాయి. సమంత ఓ స్టార్ దర్శకుడుతో రిలేషన్‌లో ఉందంటూ ప్రచారం జరుగుతోంది. ఆ స్టార్ దర్శకుడు మరెవరో కాదు.. రాజు నిడుమోరు. సమంత నటించిన ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్‌కు . రాజు నిడుమోరు దర్శకత్వం వహించారు. వీరిద్దరు చాలాకాలంగా డేటింగ్‌లో ఉన్నారని తెలుస్తోంది. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ సమయంలోనే వీరిద్దరి ప్రేమకు బీజం పడినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే రాజు నిడుమోరుకు ఇప్పటికే పెళ్లైంది. త్వరలోనే ఆయన తన భార్యకు విడాకులిచ్చి సమంతను వివాహం చేసుకోవడానికి రెడీ అవుతున్నారంటూ బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. సమంత నటించిన సిటాడెల్ సినిమాకు సైతం రాజు నిడుమోరునే దర్శకత్వం వహించారు. వీరిద్దరు రిలేషన్‌లో ఉన్నారంటూ ప్రచారం జరుగుతుంది. దీనికి తగ్గట్టుగానే ఈ జంట కలిసి దర్శనం ఇస్తున్నారు. ఆదివారం సమంత తిరుమలకు వెళ్లిన సమయంలో కూడా రాజు నిడుమోరు ఆమెతోనే ఉన్నారు.



# 'ముత్తయ్య' నుంచి 'సినిమాల యాక్ట్ జేశి..' సాంగ్

కె. సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణ చంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్‌టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పి బ్యానర్లపై వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. దివాకర్ మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ మరియు సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. త్వరలో 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్ లో ప్రీమియర్ కు రెడీ అవుతోంది. స్టార్ హీరో విజయ్ దేవరకొండ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా నుంచి 'సీనిమాల యాక్ట్ జేశి..' పాటను రిలీజ్ చేశారు. ఈ పాట లాంఛ్ చేయడం సంతోషంగా ఉందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా తమ కలల్ని సాకారం చేసుకోవాలని విజయ్ దేవరకొండ ఈ సందర్భంగా అన్నారు. 'ముత్తయ్య' సినిమా టీమ్ కు విజయ్ దేవరకొండ తన బెస్ట్ విశెస్ అందించారు. 'సీనిమాల యాక్ట్ జేశి..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ రోడ్రిగ్స్ బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేశారు. దర్శకుడు భాస్కర్ మౌర్య ముత్తయ్య పాత్రను రిఫ్లెక్ట్ చేస్తూ లిరిక్స్ రాయగా, చిన్నా.కె. ఆకట్టుకునేలా పాడారు. 'సీనిమాల యాక్ట్ జేశి..' పాట ఎలా ఉందో చూస్తే 'సీనిమాల యాక్టు జేశి ఎలిగిపోతవా...బుట్టలల్లుకుంట ఊళ్ళె మిలిగిపోతవా..ముత్తయ్య... తిక్క తిక్క ఈడియోలు జేసుకుంటవా..స్టెప్పులేసి ఎగిరి దుంకి సంపుతుంటవా..ముత్తయ్య.... పేమసైతవా పేళ్లు గోళ్లు గిల్తవా... దేశమంత లొల్లి జేస్తావా... డ్యాన్సు జేస్తవా డయ్యిలాగు జెబుతవా ఓపికంత కూడ వెడ్తావా... ముత్తయ్య..' అంటూ ముత్తయ్య వెండితెర కలను వర్ణిస్తూ సాగుతుందీ పాట.



# మే 23న విజయ్ సేతుపతి ACE మూవీ

'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించిన మోస్ట్ ఎవైటెడ్ మూవీ ACE మే 23, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈరోజు అఫీషియల్ అనౌన్స్‌మెంట్ తో పాటు స్పెషల్ పోస్టర్ కూడా విడదల చేశారు. సినిమా ఇప్పటికే సంచలనం సృష్టించడం ప్రారంభించింది. అరుముగకుమార్ దర్శకత్వం వహించిన ACEలో విజయ్ సేతుపతి, రుక్మిణి వసంత్, యోగి బాబు, బి.ఎస్. అవినాష్, దివ్య పిళ్లై, బబ్లూ, రాజ్‌కుమార్ వంటి స్టార్ తారాగణం ఉన్నారు. ఈ చిత్రాన్ని 7Cs ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అరుముగకుమార్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇది కమర్షియల్ యాక్షన్ ఎంటర్‌టైనర్.ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీని కరణ్ బహదూర్ రావత్ నిర్వహిస్తున్నారు, జస్టిన్ ప్రభాకరన్ పాటలు కంపోజ్ చేస్తున్నారు. సామ్ సి.ఎస్. నేపథ్య సంగీతం అందిస్తున్నారు. ఎడిటింగ్‌ను ఫెన్నీ ఆలివర్ నిర్వహిస్తున్నా. ఆర్ట్ డైరెక్షన్‌ను ఎ.కె. ముత్తు పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా మలేషియాలో చిత్రీకరించబడిన ACE చిత్రం టైటిల్ టీజర్, గ్లింప్స్, పాటల ద్వారా ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.



# మే 16న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'

రుచిర ఎంటర్‌టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. నవీన్ చంద్ర హీరోగా నటించిన ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్‌పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. సుందర్ .సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. ఎ.ఆర్. ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్‌లో నటించిన రేయా హరి, ఎలెవెన్‌లో కథానాయికగా నటించింది. ఈ చిత్రంలో అభిరామి, రవివర్మ, కిరీటి దామరాజు వంటి ప్రతిభావంతులైన తారాగణం కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు డి. ఇమ్మాన్ సంగీతం అందించగా, కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330